జీవుల శరీరాల్లో అధికశాతం నీరే ఉంటుంది. ప్రాణుల బరువులో 50 నుంచి 90 శాతం నీటి బరువే ఉంటుంది. అంతేకాదు, జీవకణంలోని ముఖ్యమైన భాగం సైటోప్లాజమ్‌లో 80 శాతం నీరే ఉంటుంది. దివ్యఖుర్‌ఆన్ అవతరించిన అనేక వందలసంవత్సరాల తర్వాత కాని జీవకణాలపై అధ్యయనం, సైటోప్లాజం విశ్లేషణలు జరగలేదన్నది గమనించాలి.

## పర్వతాలు స్థిరత్వకారకాలు

భూమి క్రస్ట్ స్థిరంగా ఉండేలా పర్వతాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.

"ఆయన భూమిలో పర్వతాలను మేకులుగా పాతాడు, భూమి మిమ్మల్ని తీసుకుని దొర్లిపోకుండా ఉండాలని." (దివ్యఖుర్‌ఆన్ : 16:15)

ఆధునిక ప్లేట్‌టెక్టానిక్స్ సిద్ధాంతం ప్రకారం పర్వతాలు భూమికి స్థిరత్వాన్ని ఇస్తాయి. ప్లేట్ టెక్టానిక్స్ సిద్ధాంతం వచ్చిన తర్వాత మాత్రమే శాస్త్రవేత్తలు భూమిని స్థిరంగా ఉంచడంలో పర్వతాల పాత్రను అవగాహన చేసుకోగలిగారు.

## ఆధునిక శాస్త్రవేత్తలు ఏమంటున్నారు?

ప్రొఫెసర్ ఎమిరిటస్ ఆఫ్ అనాటమీ అండ్ సెల్ బయాలజీ, అసోసియేట్ డీన్ ఆఫ్ బేసిక్ సైన్సెస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనాటమీ చైర్మన్ డా. కీత్‌మూర్ రాసిన పుస్తకం "ది డెవలపింగ్ హ్యూమన్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ పుస్తకం ఎనిమిది భాషల్లో అనువాదమయ్యింది. అమెరికాలో ఒక ప్రత్యేక కమిటీ ఈ పుస్తకాన్ని అత్యుత్తమ పుస్తకంగా ఎన్నుకుంది. అలాంటి కీత్‌మూర్ ఏమంటున్నారో చూద్దాం.

ప్రొఫెసర్ కీత్‌మూర్ ఒక కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ "మానవాభివృద్ధికి సంబంధించి దివ్యఖుర్‌ఆన్‌లో ఉన్న వాక్యాలగురించి మాట్లాడడం చాలా సంతోషంగా ఉంది. ఈ వాక్యాలు ముహమ్మద్‌కు దేవుని తరఫున వచ్చినవని నేను స్పష్టంగా అర్థం చేసుకుంటున్నాను. ఎందుకంటే, ఆయన తర్వాత అనేక శతాబ్దాల వరకు ఈ విషయాలేవీ కనిపెట్టబడలేదు. దీనివల్ల ముహమ్మద్ దేవుని ప్రవక్త అని నాకు రూఢి అవుతోంది."

డా. టి.వి.ఎన్. ప్రసాద్ కెనడాలోని మనిటోబా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఆఫ్ అనాటమీ, ప్రొఫెసర్ ఆఫ్ పీడియాట్రిక్స్ అండ్ చైల్డ్ హెల్త్, ప్రొఫెసర్ ఆఫ్ ఆబ్‌స్టెట్రిక్స్, గైనాకాలజీ అండ్ రిప్రొడక్టివ్ సైన్సెస్ హోదాలో పనిచేస్తున్నారు. ఆయన పదహారు సంవత్సరాలుగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనాటమీ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన రాసిన వైద్యశాస్త్ర పాఠ్యగ్రంథాలు, ఆయన సంపాదకత్వంలో వచ్చిన పాఠ్యగ్రంథాలు దాదాపు 22 ఉన్నాయి. 181 వైజ్ఞానిక పత్రాలను ఆయన సమర్పించారు. అనాటమీ రంగంలో కెనడాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు, జెసిబి గ్రాంట్ అవార్డును కెనడియన్ అసోసియేషన్ ఆఫ్ అనాటమిస్ట్స్ ఆయనకిచ్చి సన్మానించింది.

దివ్యఖుర్‌ఆన్‌లోని వైజ్ఞానిక అంశాల గురించి ఆయన్ను ప్రశ్నించినప్పుడు ఆయన అన్న మాటలు కూడా గమనించదగ్గవి.

"ఒక నిరక్షరాసి వైజ్ఞానికంగా లోతైన అంశాలగురించి వ్యాఖ్యానించడం, అవి విజ్ఞానశాస్త్ర పరంగా ఖచ్చితంగా ఉండడం పరిశీలిస్తే ఇదంతా యాధృచ్ఛికమని నేను అనుకోవడం లేదు. చాలా విషయాల్లో చాలా ఖచ్చితంగా ఈ వ్యాఖ్యలున్నాయి. డా. కీత్‌మూర్ మాదిరిగానే నాకు కూడా ఇదంతా దైవిక ప్రేరణ వల్ల ఆయనకు కలిగిన జ్ఞానమని అనిపిస్తోంది."

## ముగింపు

దివ్యఖుర్‌ఆన్‌లో ఉన్న అనేక వైజ్ఞానిక సత్యాలగురించి ఈ కరపత్రం కేవలం ఒక క్లుప్తమైన పరిచయాన్ని మాత్రమే ఇస్తోంది. స్థలభావం వల్ల ఇతర అంశాలు ప్రస్తావించలేకపోతున్నాము. ఉదాహరణకు వాటర్ సైకిల్ గురించి దివ్యఖుర్‌ఆన్ ఏమంటున్నది? సముద్రాలగురించి, ఖగోళశాస్త్రం, చరిత్ర, మానవశరీరశాస్త్రం, వృక్షశాస్త్రం మొదలైన వాటి గురించి ప్రస్తావించలేకపోతున్నాము. ఈ వైజ్ఞానిక సత్యాలు పద్నాలుగు వందలసంవత్సరాల క్రితమే దివ్యఖుర్‌ఆన్ ప్రస్తావించింది. ఈ గొప్ప ఆవిష్కరణలు కనిపెట్టే సాంకేతిక పరిజ్ఞానం కాని, పరికరాలు కాని అప్పట్లో లేవు. దీన్ని బట్టి ఈ వాక్యాలు, దివ్యఖుర్‌ఆన్‌లో ఉన్న మిగిలిన వాక్యాలన్నీ ఒకే ఒక్క ఏకైక దేవుడు, ఈ విశ్వాన్ని ఇందులో ఉన్న సమస్తాన్ని సృష్టించిన వాడు మానవాళి కోసం పంపిన హితబోధగా రుజువవుతోంది. దివ్యఖుర్‌ఆన్‌లోని సత్యాన్ని, సౌందర్యాన్ని గుర్తించండి, ఇహపరలోకాలకు సంబంధించిన సత్యాన్ని సౌందర్యాన్ని గుర్తించడం సాధ్యపడుతుంది.


సంప్రదించండి

ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్

IIC

040 - 6832 7832 - Hyderabad


# ఇస్లామ్‌లో సైన్స్



మౌలిక విషయాలు తెలుసుకుందాం


040 - 6832 7832

Toll Free 1800 572 3000

www.discovertruepath.com


You Tube : DiscoverTruePath

# పరిచయం

దివ్యఖుర్ఆన్ దేవుని తరఫున మానవాళికి లభించిన చిట్టచివరి దైవగ్రంథం. పద్నాలుగు వందల సంవత్సరాలక్రితం అవతరించిన దివ్యఖుర్ఆన్ ప్రాథమికంగా సైన్సు పుస్తకం కానేకాదు. అయినప్పటికీ ఇందులో అనేక విజ్ఞానశాస్త్ర విషయాలున్నాయి. ఇటీవలి కాలంలో విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల ప్రగతి కారణంగా అనేక కొత్త సాధనాలు కనుగొన్న తర్వాత తెలిసి వచ్చిన సైన్సు సంగతులు మనకు దివ్యఖుర్ఆన్‌లో కనబడతాయి. అంతేకాదు, దివ్యఖుర్ఆన్ సైన్సును వ్యతిరేకించదు. పైగా వైజ్ఞానిక పరిశోధనలను ప్రోత్సహిస్తుంది. విశ్వసృష్టి స్వభావాన్ని అధ్యయనం చేసి అవగాహన చేసుకోవడం ద్వారా సృష్టికర్త శక్తిసామర్థ్యాలను ప్రజలు మరింత చక్కగా గుర్తించగలరు.

# మానవ పిండాభివృద్ధి


దివ్యఖుర్ఆన్‌లో మానవ పిండాభివృద్ధి దశలగురించి దేవుడు తెలియజేశాడు. "మేము మానవుణ్ణి మట్టి యొక్క సారంతో సృష్టించాము; తరువాత అతనిని ఒక సురక్షితమైన స్థానంలో పడే బిందువుగా మార్చాము, ఆ తరువాత ఈ బిందువుకు ముద్ద ఆకారాన్ని ఇచ్చాము, ఆపైన ముద్దను కండగా చేశాము. తరువాత మాంసపు కండను ఎముకలుగా చేశాము, ఆ తరువాత ఎముకలకు మాంసాన్ని తొడిగాము, ఆ పైన దాన్ని భిన్నమైన సృష్టిగా చేసి నిలబెట్టాము." (దివ్య ఖుర్ఆన్ 23 : 12-14)





చిత్రం 1 : అలక దశలో మానవపిండం ఒక జలగ ఆకారాన్ని పోలి ఉండడాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు.

అరబీ భాషలో 'అలక' పదానికి మూడు అర్థాలున్నాయి. 1. జలగ - అలక దశలో మానవ పిండాన్ని జలగతో పోల్చితే చాలా పోలికలు కనబడతాయి. ఈ దశలో మానవపిండం తన పోషణను తల్లి రక్తం నుంచి పొందుతుంది. అంటే ఒక జలగ మాదిరిగా ఆధారపడి ఉంటుంది (చిత్రం 1)

2. వేలాడే ఆకారం - రెండవ చిత్రంలో దీన్ని మనం చూడవచ్చు. 3. రక్తపు ముద్ద - మానవపిండం అలక దశలో ఒక రక్తపు ముద్దను పోలి కనబడుతుంది. ఎందుకంటే ఈ దశలో మానవపిండంలో రక్తం అధికంగా ఉండడం వల్ల ఇలా కనిపిస్తుంది. (చిత్రం 3)





చిత్రం 2 : తల్లి గర్భంలో మానవ పిండం అలక దశలో వేలాడుతూ ఉండడాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు. (ది డెవలపింగ్ హ్యూమన్, మూర్ అండ్ ప్రసాద్, 5వ ఎడిషన్, పేజి 66)




చిత్రం 3 : అలకా దశలో మానవ పిండంలో ప్రారంభదశలో ఉన్న కార్డియోవస్కులర్ వ్యవస్థ (ది డెవలపింగ్ హ్యూమన్, మూర్ అండ్ ప్రసాద్, 5వ ఎడిషన్, పేజి 65)

తర్వాతి దశ ముద్గా దశ. ముద్గా అంటే నమిలివేయబడిన పదార్థం. చూయింగ్ గమ్‌ను బాగా నమిలి దాన్ని, పిండంతో పోల్చి చూస్తే ఈ దశలో పిండం నమిలివేయబడిన పదార్థాన్ని పోలి ఉన్నట్లు కనబడుతుంది. డా.మూర్, ప్రసాద్‌ల అభిప్రాయం ప్రకారం దీనికి కారణం పిండం వీపు భాగాన ఉన్న సోమైట్లు (వెన్నెముకను ఏర్పరిచే కణాలు) నమిలిన పదార్థంపై పడిన దంతాల గుర్తుల్లా ఉండడం. (చిత్రం 4 చూడండి)




చిత్రం 4
ఎ) ముద్గ దశలో మానవపిండం. ఇక్కడ మానవపిండం వెనుక సోమైట్లు దంతాల గుర్తుల్లా కనబడడాన్ని చూడవచ్చు. (ది డెవలపింగ్ హ్యూమన్, మూర్ అండ్ ప్రసాద్, 5వ ఎడిషన్, పేజి 79)
బి) నమిలిన చూయింగ్ గమ్ ఫోటో.

# తల్లిగర్భంలో 40 రోజులు

ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పిన ఈ మాటలను చదివిన తర్వాత హ్యూస్టన్‌లోని బేలర్ కాలేజి ఆఫ్ మెడిసిన్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనాకాలజీకి ఛైర్మన్, ప్రొఫెసర్ ఆఫ్ మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనెటిక్స్ ప్రొఫెసర్ సింప్సన్ వ్యాఖ్యానిస్తూ మానవపిండం అభివృద్ధిలో మొదటి 40రోజులు కీలకమైనవని చెప్పారు.

"మీలో ప్రతి ఒక్కరికి, మీ సృష్టికి అవసరమైన అంశాలన్నీ మీ తల్లి గర్భంలో 40 రోజుల్లో చేర్చబడ్డాయి." (ప్రవక్త ముహమ్మద్ (స)

"మానవపిండం 42 రాత్రులు గడిచిన తర్వాత దేవుడు ఒక దేవదూతను పంపిస్తాడు. ఆ దేవదూత పిండానికి ఆకారం ఇచ్చి వినికిడి, దృష్టి, చర్మం, మాంసం, ఎముకలు .... అందజేస్తాడు"(ప్రవక్త ముహమ్మద్ (స)


ఆధునిక విజ్ఞానశాస్త్రం ప్రకారం మానవపిండం అభివృద్ధిలో ఆరవ వారం ముగిసిన తర్వాత (అంటే 42 రాత్రులు) పిండం అవయవాల అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. నాల్గవ వారం నుంచి ఎనిమిదవ వారం వరకు ఈ అభివృద్ధి వేగంగా ఉంటుంది.

ప్రవక్త ముహమ్మద్ (స) అంత ఖచ్చితంగా ఈ సమయాన్ని చెప్పడం చూసి ప్రొఫెసర్ సింప్సన్ ఆశ్చర్యపోయారు.

# కలవని సముద్రాలు

"రెండు సముద్రాలు ఒకదానితో ఒకటి కలిసిపోయేటందుకు ఆయన వాటిని వదలిపెట్టాడు. అయినా వాటి మధ్య ఒక తెర అడ్డంగా ఉన్నది. అవి దానిని అతిక్రమించవు. " (దివ్యఖుర్ఆన్ 55: 19)

విభిన్నమైన నీటి లక్షణాలున్న రెండు సముద్రాలు ఒకదానితో ఒకటి కలిసిపోవడం జరగదన్న వైజ్ఞానిక సత్యాన్ని సముద్రశాస్త్రవేత్తలు ఇటీవల కనిపెట్టారు. సర్ఫేస్ టెన్షన్ అనే భౌతిక లక్షణం వల్ల ఈ సముద్రజలాలు వేర్వేరుగానే ఉంటాయి. రెండు సముద్ర జలాల సాంద్రతలో ఉన్న తేడా వల్ల ఈ రెండు సముద్రాల మధ్య ఒక పలచని తెర లేదా గోడ ఉన్నట్లు ఇవి కలవలేవు. (చిత్రం 5 చూడండి)




# నీటి నుంచి జీవావిర్భావం

అల్లాహ్ ప్రతి ప్రాణిని ఒక విధమైన నీటితో సృష్టించాడు. ఒకటి పొట్టపై నడుస్తుంటే, మరొకటి రెండు కాళ్ళపై, ఇంకొకటి నాలుగు కాళ్ళపై నడుస్తోంది. ఆయన తనకు ఇష్టమైన దానిని సృష్టిస్తాడు, ఆయనకు ప్రతిదానిపై అధికారం ఉన్నది. (దివ్యఖుర్ఆన్ 24 : 45)